3. P. SUDHEER KUMAR	801073	830
4. VIDYASAGAR	840075	919

Y. Gopi Krishna, RAC Student got admission into Indian School of Mines, Dhanbad securing a Rank of 180

NOTE: Long term and intensive Batches Commence in the first week of September 1994.

For application form and Prospectus send Rs. 50/- by M.O. only from 20.7.94 onwards

THIS LIST IS EXCLUSIVE OF ST, SC, BC AND OTHER RESERVATIONS

NAME	H.T.NO.	RANK
Ravi Babu. K	M 35911	535
Sudhakar Reddy. V	M 46322	540
Srivani. T	M 53315	545
Ram Prasad. V	M 46589	546
Radhika. K	M 44398	549
Padma. G	M 21626	558
Gopi Raju. V.V	M 58064	559
Ramana Reddy. M.V.	M 21522	562
Sravan Kumar. T	M 44168	565
Lalitha. J	M 42978	577
Praveen. S	M 46485	602
Mythili. K	M 46114	610
Mahesh. V.V	M 45662	614
Kamalakar. NC	M 44590	621
Moosa. MD	M 52544	628
Rajasekhar. V	M 45435	633
Lokesh. B	E 131779	640
Mallesh. V	M 46890	641
Charan. CR	M 46562	653
Prasad. VVSR	M 45447	655
Ravi Kiran. V	M 40289	659
Ramakrishna. PD	M 50379	663
Sarath. G	M 45334	664
Krishnaveni. N	M 44706	673
Srinivasulu Reddy. D	E 13307	673
Praveen. R	M 45351	679
Ramakrishna Reddy. PV	E 137319	692
Saritha. B	M 46583	694
Ubaid Nawaz	M 45480	701
Rajesh Kumar. S	M 44127	708
Sarada. C	M 45644	720
Narayana Prasad. B	M 45613	722
Rakesh Kumar. D	E 131933	723
Sivashankar Reddy.	M 101672	726
Ramakishore Kumar. NV	M 21184	728
Manohar Rao. M	M 46674	730
Ram Mohan. P	M 45950	734
Srinivasa Rao. M	M 46417	744
Ajay. D	E 126949	745
Haritha. K	M 23532	750
Neelima. K	M 49147	763
Ramakrishna. B	M 45186	765
Latha. G	M 50042	766
Kiran. B	M 21568	786
Anitha. S	M 44112	792
Rateen Kumar. KR	E 132283	867
Chidambara Kiran Kumar. K	E 134588	876
S.R. Krishna Reddy. N	E 147691	918
Vijay Krishna. P	E 133324	1001
Anil Kumar. K	E 137500	1018
Shirish. T	E 133935	1158
Ramsinga Reddy. D	E 132546	1167
Praveen Kumar. S	E 132357	1184
Vinodh Kumar. MV	E 133383	1187
Ravi. YGK	E 131634	1260
Kishore. KV	E 134766	1263
Srikanth. A	E 136019	1304
Ganesh	E 134677	1357
Suresh. V	E 134474	1381
Hema Sekhar. KP	E 132297	1432
Santhosh Kumar. K	E 134206	1510
Ramesh Kumar Reddy. P	E 131615	1525
Rama Sekhar. P	E 104149	1591
Mahesh Kumar. J	E 134800	1672
Veera Raghava Reddy. K	E 133208	1687
Prasad Reddy. C	E 137145	1911
Zahir Ahmed. M	E 125815	1930
Chandra Sekhar Reddy. G	E 147058	2004
Siva Kumar. M	E 136399	2218
Giri Prasad Reddy. D	E 137315	2247
Lalith Kishore. B	E 159630	2292
Ravi Kumar. G	E 131933	2365
Sanjay. M	E 113881	2472
Satheesh. K	E 134354	2492
Srinivasulu Reddy. K	E 133958	2537
Venkata Reddy. K	E 132732	2617
Venumadhav. Y	E 122169	2684
Kiran. I	E 156411	2812
Naveen Reddy. K	E 134488	2859
Narahari. B	E 134729	2771
Timoty Neol. T	E 131651	2788
Venugopal. CH	E 129396	2790
Amit Jain	E 110400	2967
Badrinath. R	E 134900	3002
Ramakrishna Babu. G	E 134262	3042
Prakash Babu. M	E 136444	3072
Amrel Babu. K	E 134218	3153
Nanda Kumar Reddy. C	E 133444	3296
Ravi Kumar. A	E 117035	3395
Sasidhar. K	E 132946	3439
Nirupama. G	E 137108	3438
Shanti Priya. M	E 134849	3481
Vamsi Krishna. G	E 131812	3676
Sudhir Raja. KV	E 132601	3594
Srihari. R	E 133369	3757
Rajani Kanth. CH	E 133778	3906



రామతీర్థం తిరునాళ్లకు తరలివచ్చిన భక్త జనసందోహానికి 'పెన్నార్ ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్' తరఫున ఫలహార పొట్లాలు పంపిణీ చేస్తున్న శ్రీమతి పెంచలపల్లి జయమ్మ

సణుగుడు

నాల్గవ పేజీ కొరవ

వెందాలు. చుట్టూ చేరిన వారు పుల్లలు ఎగద్రోసే వారు కావడం మరీ ప్రమాదకరంగా వుంది.

ఈ పరిస్థితులలో జెకె దిద్దుమని పనిచేస్తుందా? సంఘలు, రాయబారాలు నిర్వహించాలంటే ఇరు పక్షాలకూ సమ్మతమైన రాయబారి కావాలి! జెకె నిన్న మొన్నటి వరకు ఇరువురికీ ఇష్టుడే; కానీ ఇప్పుడో?

తొలి సంప్రదింపులలోనే జెకెకు ఈ ప్రశ్న ఎదురైనట్లుంది! మాగుంటకు మద్దతుగా తమను వెలెత్తి చూపుతూ పత్రికా ప్రకటన ఇవ్వడం వరకు సర్దుక పోదగిన సంగతేకాని, తమపై దండయాత్రకన్నట్లు పెంచలకోనకు తరలి వచ్చిన మాగుంట సైనిక విన్యాసంలో పాల్గొన్న మీరు మా శ్రేయోభిలాషులవుతారని వారు ప్రశ్నించారట.

సుబ్బరామరెడ్డి గారి నుంచి జెకెకు ఎటువంటి ప్రత్యుత్తరం వచ్చిందో ఇంకా తెలియలేదు. ఆయన ఢిల్లీ ర్యాలీ, భోజన, బస ఏర్పాట్లలో తల మునకలుగా వున్నారు. కాని ఇది వరకు జనార్దనరెడ్డి స్థాయిలో జరిగిన రాజీ యత్నాన్నే తిరస్కరించిన సుబ్బరామిరెడ్డి, ఈ సంధికి తలూపి వుంటారా? అసలీ యత్నం జెకె స్వయం [illegible]యమా, మరెవరి పనుపునో పూనిరా? ఇప్పటి స్పీడు [illegible]

గమనించిన ముఖ్యమంత్రి, ఇద్దరినీ ఛల్లబరచడానికి జెకె ద్వారా చేస్తున్న ప్రయత్నమిదని విశ్వసనీయ వర్గాల కథనం. తాను నేరుగా సంభాషించకుండా, జెకెని దూతగా పంపి ట్రయల్ చూస్తున్నట్లున్నారు ముఖ్యమంత్రి. విజయభాస్కరరెడ్డి గారు గట్టిగా చెప్తే మాగుంట సుబ్బరామిరెడ్డి కూడా వినకుండా పోతారా అన్నది జెకె ధైర్యం అయినట్లుంది! కాని ముఖ్యమంత్రి ప్రత్యేక దూతగా జెకెను విశ్వసించగలరా [illegible]భయులూ?

ఒక వేళ విశ్వసించినా, రాజీకి షరతు లేమిటి? సంధికి సూత్రం ఏమిటి? [illegible] పరకటి వలె క్షమా[illegible]. చేతులుకలుపు కోవడాలతో యుద్ధ విరమణ జరుగుతుందా? లేక రాపూరు, ఒంగోలు విషయంలో ఒకరికొకరు స్పష్టమైన హామీలు ఇవ్వాల్సి వుంటుందా? అవి సాధ్యమా? సాధ్యం కాదని మన మెందుకు అపశకునం పలకాలి; బలీయమైన ఈ రెండు శక్తులూ కలిసి కాంగ్రెస్‌ను గెల్పించడానికి సిద్ధ పడేటప్పుడు- మనవద్దు ఇప్పానంటే వద్దనే అత్తలెవరూ లేరు!

ఇదిట్లా వుంటే ఆనం వారిపై బల ప్రదర్శనగా జరిగిన పెంచలకోన

వైద్యశాల వసతి ప్రవేశ స్వీకారోత్సవానికి దేముళ్లమంత్రి శ్రీ కలిగి యానాదిరెడ్డి ముఖం చాటేయడం చెవిపల్లి అన్న ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదు. మాగుంట సుబ్బరామరెడ్డి జీపులో మనిషిగా, ఒద్దిగా తిరిగే యానాదిరెడ్డి గారు అయన్ను వ్యతిరేకించి గైరహాజరు కావడానికి కారణం కేవలం అనారోగ్యమేనా? లేక రాజకీయ పునరాలోచనలా? యానాదిరెడ్డి గారు సాధారణంగా ఇంటికి వచ్చి వెతుక్కొని ఎవ్వరికీ దొరకకుండా తిరుగుతుంటారు. ఒక్క సుబ్బరామిరెడ్డిగారి విషయంలోనే గాలానికి చిక్కుక పోయారు. ఎంతైనా ఆ గాలానికి గుచ్చివుండే 'ఎర' బరువైనదిగానే వుంటుంది కదా? మళ్లీ పునరాలోచన అంటే మతలబు చిన్నదై వుండదు. విచారించి చెప్తాను.

365 యుగాలు

మొదటి పేజీ కొరవ

విశృబ్దంగా భరించిన ఆ మహావ్యక్తి లేని లోటు అడుగడుగునా మమ్మల్ని బాధిస్తూనే వుంది; చీకటిలో తారాడినట్లుగా వుంది.

ఒక వ్యక్తి ఆలోచనలు, ఆత్మవిశ్వాసం, అంకిత భావం, త్యాగ చింతన, ధీశక్తి, కఠోర పరిశ్రమలతో జీవించే సంస్థలు, ఆ వ్యక్తి అస్తమయంతో ఎటువంటి అనాథలుగా మిగిలిపోతాయో, ఇల్లాడి పోతాయో, దారీ తెన్ను తోచక విల విల లాడుతాయో తెలుసు కోవడానికి శ్రీరామమూర్తి గారు లేని జమీన్‌రైతు పత్రికే నిదర్శనం.

ఒకటా, రెండా? నలభై ఏళ్ల నిర్విరామ అనుబంధం పత్రికతో ఆయనకు. ఇంత సుదీర్ఘ కాలం ఒకే పత్రికను కనిపెట్టుకొని వుండిన సంపాదకుడు తెలుగు పత్రికా ప్రపంచంలో మరెవ్వరూ లేరు. అందువల్లే -లోపలుండే మాకే కాదు, నాలుగైదు దశాబ్దాలుగా విడవకుండా పత్రిక చదివే సన్నిహిత పాఠకులు సైతం శ్రీరామమూర్తి గారు లేని లోటును వారం, వారం జ్ఞప్తికి తెచ్చుకుంటూనే వున్నారు. ఏదో తెలియని అసంతృప్తి, ఆవేదన అనుభవిస్తున్నారు.

ఏ లోకంలో వున్నా 'జమీన్‌రైతు' పత్రిక పచ్చగా వుండాలనే ఆశీర్వాదం ఆయన నుంచి ఎప్పుడూ అందుతూ వుంటుందన్న నమ్మకమే; ఆయన మూర్తి అదృశ్యమైనా, మనోస్ఫూర్తి నిండివెలి పత్రికను అంటి పెట్టుకుని వుంటుందన్న విశ్వాసమే మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నది; పత్రికను బ్రతి కిస్తున్నది! శ్రీరామమూర్తిగారు లేని లోటు ఎప్పటికీ, ఎవరూ తీర్చలేనిది, పూడ్చలేనిది. ఆ మహామనస్వత మూర్తి స్మృతికి అశ్రు నీరాజనం అర్పిస్తూ-తన లోని చిత్తశుద్ధి, అంకితభావం, కఠోర పరిశ్రమాసక్తి మాకు కొంతకు కొంత అబ్బేటట్లు పై లోకాలనుంచి ఆయన మమ్మల్ని ఆశీర్వదించాలని వేడు కుంటున్నాము.

(జమీన్‌రైతు [illegible])



ఐఎంఏకి జెపి చిక్కు ప్రశ్న క్లాక్

నెల్లూరు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనానికి డాక్టర్ జెపి రెడ్డి ఒక వింత గడియారం బహూకరించారు. ఇదే పేజీలో పైనున్న ఫోటో అదే! చూడగానే ఎవరికీ ఏమీ అర్థం కాదు. అర్థం కాకుండా తికమక పెట్టడమే జెపి స్పెషాలిటీ.

మధ్యలో కన్పించేది ఎర్ర త్రికోణం; ఆ పైన షి, హర్, వుమన్, ఫిమేల్, హీరోయిన్ అన్న పదాల క్రింద అండర్ లైన్ చేసినవి పుంలింగ సూచనలు. ప్రతి స్త్రీలింగ పదంలోనూ ఒక పుంలింగ ధ్వని వుంది కాబట్టి, ఆడపిల్ల, మగ పిల్లవాడు వేరు కాదని; అడపిల్ల పుట్టిందని మరో కాన్పుకు [illegible] ఒక్క, రెండు ఆలోచించ వద్దని సందేశ మిస్తున్నారు జెపి. జనాభా నియంత్రోత్సవం సందర్భంగా ఇచ్చిన బహుమతి కాబట్టి, ఆ సందేశమట.

జెపి పొరపాటున సెక్స్ స్పెషలిస్ట్ అయిపోయారు కాని, ప్రవృత్తి రీత్యా కళాకారుడు కావలసిన వారు. ఇటువంటి కళాత్మక విషయాల మీద చూపే శ్రద్ధ, వెచ్చించే సమయం, వ్యయం వృత్తి మీద చూపితే ఈ పాటికి టౌన్‌లో తిరుగులేని డాక్టర్ అయి వుండేవాడు. రెండింటికీ చెడ్డాడన్న ధ్వని మీకు స్ఫురిస్తే తప్పు మాది కాదు!

నెల్లూరు ముచ్చట్లు

7 వ పేజీ కొరవ

లైసెన్సు లేని ఇంగ్లీషు సినిమా క్యాసెట్లు వెయ్యికి పైగా వుండినాయట. అంగడి మేనేజరు శ్రీ వి. విష్ణు వర్ధన రెడ్డిని పోలీసు అరెస్ట్ చేసింది.

నెల్లూరులో ఇటీవల బ్లూఫిలిం మహమ్మారి మళ్లీ విజృంభించింది. ఈ నీచ వ్యాపారాన్ని కఠినంగా అణచి వేయకుంటే చదువుకునే పిల్లలు మానసిక రోగ గ్రస్తులౌతారు.

ఎమ్‌సెట్‌లోనూ ర్యాంకుల పంట

ఇంటర్మీడియట్‌లో వలెనే ఎమ్‌సెట్‌లోనూ నెల్లూరు కోచింగ్ సెంటర్లు ర్యాంకుల పంట పండించు కున్నాయి.

కోరా ఇన్‌స్టిట్యూట్‌కు ఇంజనీరింగ్‌లో ప్రథమ ర్యాంకు, మెడిసెన్ ఎంట్రెన్స్‌లో 5, 6 ర్యాంకులు లభించాయి. ఈ విద్యార్థులు ముగ్గురూ - టి. జవహర్‌లాల్, ఎ.వి. మహేష్, కె. సతీష్ - కూడా కోరాలో ఎంట్రెన్స్ కోచింగ్ తీసుకోవడమే కాకుండా, వారి రెసిడెన్షియల్ కాలేజీలోనే ఇంటర్మీడియట్ చదివారు. ఇన్‌స్టిట్యూట్ తరఫున మెడిసిన్‌లో 121 మందికి, ఇంజనీరింగ్‌లో 90 మందికి సీట్లు లభించాయట. రిజర్వేషన్ల క్రింద మరి 80 మంది సీటు పొందే అవకాశం వుందట. చెప్పాలో దగిన ఫలితాలివి. ఒక్క ఇన్‌స్టిట్యూట్ నుంచి ఇందరేసి విద్యార్థులు సీట్లు తన్నుక పోవడమంటే మాటలా? కోరా యాజమాన్యాన్ని ఈ విషయంలో మనసారా అభినందిస్తున్నాము. గత సంవత్సరం వీరికి వచ్చిన 1, 4 ర్యాంకులు [illegible]

అంతకు మించిన మంచి ర్యాంకులు తెచ్చుకోవడం ద్వారా ఈ ఏడాది వారు తమ ప్రతిష్ఠను పెంచుకున్నారు.

నారాయణ కోచింగ్ సెంటర్‌కు ర్యాంకులు అంటే మంచి నీళ్ల ప్రాయం. ఒక్క ఏడాది కూడా విరామం వుండదు వారికి ర్యాంకుల సాధనలో! ఈసారి నారాయణ విద్యార్థిని కుమారి సి.హెచ్. హిమబిందు మెడిసెన్‌లో 3వ ర్యాంకు సాధించింది. ఆమె ఎవరో గాని సరస్వతి దేవి మానస పుత్రిక వలె వుంది. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ఆమెది స్టేట్ ర్యాంకే!

మెడిసిన్‌లో నారాయణకు వందకు లోపు ర్యాంకులు 11 వచ్చాయి. రాష్ట్రంలో మరే ఇన్‌స్టిట్యూట్ కూడా ఇంతటి ఫలితం సాధించి వుండదు. నారాయణ కష్టజీవి. కష్టేఫలి అన్న నానుడికి నిర్వచనం.

కొళాయిల పన్ను- నిరసన సమావేశం!

నెల్లూరు టౌన్‌లో కొళాయిల పన్నును నెలకి ఒకటికి పది నుంచి 40 రూపాయలకు పెంచి నందుకు నిరసనగా, సింహపురి ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ 24 తేది ఆదివారం [illegible] కళ్యాణ [illegible] జరుపుతున్నది. మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గంతపరపు సీతురామరెడ్డి గారి నిర్వహణలోని సభ ఇది. ఈ విషయంలో ఆయన ఏకైక [illegible] భావానికి [illegible] వెప్పాల్సి [illegible]స్తుంది.

ఆర్టీసీలో కొట్లాటలు - పోలీసులే దోషులు!

రెండేళ్ల క్రితం [illegible] [illegible] పోలీసుల మధ్య జరిగిన [illegible] [illegible] [illegible]

ఇల్లు అమ్మబడును

నెల్లూరు నగరం నడిబొడ్డున విజయ మహల్ సెంటర్ దగ్గర (సెంటర్ నుండి 5 [illegible]ల్లు) డోర్ నం. 16/1928 రామమూర్తి నగర్ వైపు తూర్పు వాకిలి - ఇండి ముందర గిరిజన కార్పొరేషన్ వారి చౌకడిపో వున్నది 40 అంకణముల స్థలంలో 29 అంకణముల కట్టుబడి బ్రంకురోడ్డుకు, ఆత్మకూరు బస్టాండుకు V.R. కాలేజికి, స్యామ్‌దాస్ స్కూలుకు ఇంకా అనేక కాన్వెంట్లకు, డాక్టర్ క్లినిక్‌లకు, సినిమా హాల్సుకు అతి సమీపం. త్వరపడండి. ధర, ఇతర వివరములకు పై అడ్రసులోనే స్వయంగా సంప్రదించండి. ఫోన్ నం. 23760

AVAILABLE WITH
SPECIAL DISCOUNT



PHILIPS
TELEVISIONS
COLOUR & BLACK & WHITE
Authorised Sales and Service Dealer
BABU ELECTRONICS
TRUNK ROAD, NELLORE. PH: 24212

అమెరికా యాత్ర

4 వ భాగం

[illegible] (తరువాయి): Doughnuts (తియ్యగా ఉండేపిండి వంటి పిండితో) అమెరికన్లు అల్పాహారంలో అర్పణగారు. నేను తరిగా వున్న ఒక అమెరికన్ గృహ పార్శువు రిపోర్టర్స్ మాంసం ముక్కలు రిడ్డం లేదు పంది. మిగ్గిలిన మొదటి భోంచేసి మిగ్గిలిన సమస్యం చెప్పి ఆ రాత్రికి గొడ్డుమాంసంతో కాలం గడిపాను. ఆశ్చర్యమైనా, మాంసాహారమైనా ఉప్పు కారం లేకుండటి పురుషోరం.

మా మర్నాడు వాలెంటైన్ కమిటీలో కాఫీలో ఒక డాక్టర్ స్టాన్ పంది చర్చలో కనబడలాయి. వీరిలో నిజామాబాద్ వస్తువులు రాదాపు అన్నీ లభ్యమవుతాయి. పెద్ద నగరాలలో ఇవి ఒక ఏరా ప్రాంతాన్ని ఆక్రమించి వున్నాయి. ఉక్కిరి వస్తువులలో చాలా వరకు వైనా, వైనాక్, కొరియా, జపాన్ దేశాలలో ఉత్పత్తి అయినవి. భారతదేశం నుంచి ఎంత వెతికినా ఒక్క వస్తువు కూడా కనిపించదు. మేము రాదాపు 20 సూపర్ మార్కెట్లను పర్యంచాం. ఈ శోధనమైన పరిస్థితికి కారణం భారతీయ వ్యాపారస్థులలో నిజాయితీ లోపించడం; భారతీయ వస్తువులో నాణ్యత లేకపోవడం.

మేము కింబర్ గార్డెన్‌నుంచి మొదటి హైయ్యర్ సెకండరీ దాకా విద్యాభ్యాసం చేసే స్కూళ్లను కొన్నిటిని దర్శించాము. రట్గర్స్ పట్టణంలోని లాయిసియానా హైస్కూలు. ఆ రాష్ట్రంలోని మేరు ప్రతిష్టాత్మక కంటి దీనిలో ప్రవేశం చాలా కష్టం. దీనిలో మన భారతీయ విద్యార్థులు చాలా మంది వున్నారు. [illegible] పోవర్ లో ప్రదర్శించిన రోబో [illegible] భారతీయ విద్యార్థులు చాలా కనపడ్డారు. ఈ విశ్వవిద్యాలయాల చరిత్ర [illegible] గురించి గ్రంథాలు ఈ విశ్వ విద్యాలయాల [illegible] శాఖలలో పనిచేస్తున్న [illegible] ఆచార్యులను కొంత [illegible] కింద్రం భా[illegible] ప్రాచీన అమెరికన్ [illegible] విద్యార్థులు [illegible] విద్యాసంస్థ [illegible] అర్హత [illegible] వారు [illegible] ఎవరికి ఆదోక నిదర్శనం.

ఈ పర్యటనలో మేము, గత పదేండ్లకు పైబడి అమెరికాలో స్థిరపడిన భారతీయ కుటుంబాలను, అంధ్ర కుటుంబాలను కలిశాము. గణనీయ సంఖ్యాకులు వైద్య విద్యార్థులలో ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలుగా అక్కడ స్థిరపడ్డారు. మీరే చాలా మంది అమెరికన్లకన్నా ఉన్నత గల అధునిక వితరణలు పొందారు. వీరందరూ తమ ప్రతిభ చేత అమెరికన్ గౌరవాన్ని చూరగొన్నవారు. అక్కడ కొన్ని కుటుంబాలను గురించి ప్రస్తావిస్తాను. విదిలో పట్టణంలో డా. రుయా గుర్తుపెట్టే గారి సతీమణి డా. మణియ గార్ల గృహంలో నేను రెండు రోజులు అతిథిగా వున్నాము. వీరు ఆ పట్టణ ఫిలడెల్ఫియా నుంచి 30 ఏకరాల భూమికొని అందులో మూడు ఎకరాలలో, విశాలమైన మూడు బెడ్‌రూముల గృహం నిర్మించారు. ఎవరెస్టు నగరంలో వారు డా. సుశీల్‌కైన్, లక్ష్మీ కైన్ అతిథ్యమిచ్చారు. సుశీల్‌కైన్ బాయిసియానా స్టేట్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. వైద్య పర్యటనలో ఉత్పత్తి అయినవి. భారతదేశం నుంచి ఎంత వెతికినా ఒక్క వస్తువు కూడా కనిపించదు. మేము రాదాపు 20 సూపర్ మార్కెట్లను పర్యంచాం. ఈ శోధనమైన పరిస్థితికి కారణం భారతీయ వ్యాపారస్థులలో నిజాయితీ లోపించడం; భారతీయ వస్తువులో నాణ్యత లేకపోవడం.

మేము కింబర్ గార్డెన్‌నుంచి మొదటి హైయ్యర్ సెకండరీ దాకా విద్యాభ్యాసం చేసే స్కూళ్లను కొన్నిటిని దర్శించాము. రట్గర్స్ పట్టణంలోని లాయిసియానా హైస్కూలు. ఆ రాష్ట్రంలోని మేరు ప్రతిష్టాత్మక కంటి దీనిలో ప్రవేశం చాలా కష్టం. దీనిలో మన భారతీయ విద్యార్థులు చాలా మంది వున్నారు. [illegible] పోవర్ లో ప్రదర్శించిన రోబో [illegible] భారతీయ విద్యార్థులు చాలా కనపడ్డారు. ఈ విశ్వవిద్యాలయాల చరిత్ర [illegible] గురించి గ్రంథాలు ఈ విశ్వ విద్యాలయాల [illegible] శాఖలలో పనిచేస్తున్న [illegible] ఆచార్యులను కొంత [illegible] కింద్రం భా[illegible] ప్రాచీన అమెరికన్ [illegible] విద్యార్థులు [illegible] విద్యాసంస్థ [illegible] అర్హత [illegible] వారు [illegible] ఎవరికి ఆదోక నిదర్శనం.

మా పర్యటనలో మేము, గత పదేండ్లకు పైబడి అమెరికాలో స్థిరపడిన భారతీయ కుటుంబాలను, అంధ్ర కుటుంబాలను కలిశాము. [illegible]



[illegible] హైదరాబాదులో ఎగిరిన సందరం పెదరి ప్రొఫెస్సు అందించు రమణీయ దృశ్యాలు ధైర్యస్థ సమాచారంలో [illegible] ఆర్టిస్టులు పెద్దలు డాక్టర్ వి. [illegible] ఎవరమయిన కలికి ఎక్కువమంది [illegible] [illegible] మేనల్లు. వారాలకారు శ్రీనివాసులు. రాజశ్చంద్రుడు

గోపాలరెడ్డిని అతని పేరు అడిగింది. గోపాల రెడ్డి అని చెప్పగానే, ఎక్కడ పాతుకున్నారని అడిగింది. అలెగ్జాండ్రియాకు అని చెప్పగానే అలెగ్జాండ్రియాలో డాక్టర్ సివిరెడ్డి గారు మీ బంధువా? అని మళ్ళీ అడిగి వివరాలు తెలుసుకొని, అవి అన్నీ చెప్పి వారు బయలుదేరాము. మాకు వారు తెలియని తెలియదు. అని గోపాలరెడ్డి చెప్పాము. అమె ఆశ్చర్యంతో ఏమిటి, అలెగ్జాండ్రియాలో సివిరెడ్డి వంటి ప్రముఖ డాక్టర్ గురించి మీకు తెలియదా? అని ఆశ్చర్య పోయింది. ఏ.వి. రెడ్డిగారు అలెగ్జాండ్రియాలో మంచి తనానికి మారు పేరుగా వున్నారు. వారు వారాంతపు ఆదివారం కుటుంబాలను ఆహ్వానించి మాకు చిన్నగా ఇచ్చారు. దక్షిణ ఎల్లాంటిని గ్రామీణ యూనివర్సిటీలో నెల్లూరు వారైన నందిగం గరెంద్రగారు కంప్యూటర్లలో ప్రొఫెసర్‌గా వున్నారు. న్యూ ఆర్లియన్స్ నగరంలో నెల్లూరు జిల్లా వారైన నక్క రఘునాథరెడ్డి, డాక్టర్ విద్యుల్లతగారు ఉన్నట్లు వి.వి. రెడ్డిగారు వారి ఆతిథ్యాలిచ్చారు. కాని, మేము వారిని కలువలేక పోయాము. ఇట్లా ఎంతో మంది భారతీయులు, అంధ్రులు ఉన్నత విద్యనభ్యసించి, ఉన్నత పదవులు నిర్వహిస్తూ, అమెరికన్ల అభిమానాన్ని సంపాదించి, సంపన్నంగా, గౌరవంగా జీవితాలు కొనసాగిస్తున్నారు.

అమెరికన్లను, శ్వేతజాతీయులైన అమెరికన్లను జాతి పరంగా వేధించే సమస్య నీగ్రోల సమస్య. ఈ నీగ్రోలను బ్లాక్స్ అని లేదా ఆఫ్రికన్ అమెరికన్స్ అని పిలవాలని. నీగ్రోలు అని పిలిస్తే వారు బాధపడతారని తెలిపారు. రక్షిత రాష్ట్రాలలోని జనాభాలో వీరు మూడో వంతు ఉన్నారు. వీరు అమెరికన్ నగరాలలో, తెల్లవారిమధ్య గతిపై నిక్కచ్చజీవితాలు చూచిన తర్వాత, ఏ మోహం పెట్టుకుని అమెరికన్ అధ్యక్షుడు ఇతర దేశాలలో మానవ హక్కుల భంగపాటును గురించి కేకలు వేస్తున్నారు? అనిపిస్తుంది. 1863 వరకు వీరు తెల్లవారికి బానిసలుగా ఉండినారు. 1863 లో వీరికి ఒక ప్రకటన ద్వారా అబ్రహం లింకన్ దాస్య విమోచన కల్పించారు. అమెరికన్ రాజ్యాంగానికి 13,14 సవరణల ద్వారా వీరికి అన్ని రాజకీయ, పౌర హక్కులు కల్పించారు. వారి జరిగి వేదికి 130 ఏండ్లయినప్పటికీ, వీరి ఒక్కష్ట జీవితాలలో పెద్దగా మార్పురేదు.

భారతదేశంలో కొన్ని వేల యేండ్లుగా పాదుగొని సాగి వున్న అస్పృశ్యత కుల వ్యవస్థ మొదలయిన సమస్యలను ఒకటి ఒకే విధంగా సామాన్యంగానే పరిష్కరించి కొనగుగుతున్నామని గర్వంగా చెప్పుకోవచ్చు. అయితే మనకి సాంఘిక సమస్యలు అమెరికాలో నీగ్రోల సమస్య వంటి చరమమైన సమస్య నీగ్రోలు వేరే పేటలలో [illegible] అని చెప్పి, చెప్పాలంటే [illegible] గొల్లపల్లి ఉంటాయి. పగిలి పోయిన కుటిలతో, విరిగిపోయిన తలుపులతో ఉన్నవారి ఇళ్ళు చాలా చిన్నవి. వారు బూట్ పాలిషుల్ని, చెత్త ఊడ్చేవారు, తోటమాలులు, హ్యూన్లు మొదలైన పనులు చేస్తుంటారు. కొంత మంది రక్షక భట ఉద్యోగులలో కన్పిస్తారు. వారు చేయగల పెద్ద ఉద్యోగం, కొన్ని ప్రదేశాలు బస్సు కండెక్టరులో బస్సు డ్రైవర్లుగా మాత్రమే అనిపించింది. వీరిలో చాలా మంది మోహాలలో దరిద్రం; దరిద్రానికి మించిన దైన్యం తాండవిస్తుంటుంది. న్యూఆర్లియన్స్ వంటి కొన్ని పెద్ద నగరాలలో వీరు రొమ్మిరి ఆటలు ఆడి, రక్తగార్లుగా పాటలు పాడి జీవితం సాగిస్తున్నారు. పదేళ్లలోపున ఉన్న వీరి పిల్లలు బీర్ల ప్రక్కన నిలబడి, ఉదయం నుంచి సాయంత్రం వరకు వీధి నృత్యాలు చేసి పాట్లలు నింపు కొంటారు. ఒక అబ్జర్వర్ బొగ్గులో "నాకు, నా కుటుంబానికి మూడు రోజుల నుంచి ఉండిలేదు ధర్మం చేయండి" అన్నివాసి. ఆ అక్షరాలను మెరకు తగిలించుకొని, వీధుల మెరట నిలబడి అడుక్కుంటినే నీగ్రోలను మేము న్యూ ఆర్లియన్స్‌లో చూచాము. వీరిలో ప్రభుత్వకాని, ఇతరత్రా కాని ఉన్నత పదవులు నిర్వహించేవారు రెండు శాతంపైన ఉండరు. మేము 15 రోటరీ క్లబ్‌లు దర్శించాము. ఏ ఒక్కరో ఇద్దరో తప్ప, ఎక్కడా నీగ్రోలు రోటరీ సభ్యులుగా లేరు. మేము రెండు కైర్లను సందర్శించాము. ఒక కైలులో ఉన్న 2500మంది నేరస్థులలో తెల్లవారు ఏ పదిమందో కనపడ్డారు. మిగిలిన వారంతా నీగ్రోలే. అంటే, వీరి దరిద్రం వల్ల వీరొక క్రిమినల్ సైడ్‌గా తయారయ్యారు. వీరు యు.యస్.ఏ లో మైనారిటీల కిందే లెక్క. ఇండియాలో మాదిరే రాజకీయ పార్టీల ఫాటిలు, ఎలక్షన్ల దృష్టిలో పెట్టుకొని విడదీసిన వరాలన్ని ఇస్తూంటాయి. వీరికి పుట్టే బిడ్డలకు ఒక్కో బిడ్డకు కొంత మొత్తం లెక్కన ప్రభుత్వం చెల్లిస్తుంటుంది. అందువల్ల వీరు బిడ్డలను వరుసగా కంటూ పోతారు. అది వారికి ఒక విధమైన ఆదాయం. వీరి బళ్ళు కాలేజీలు వేరుగా వున్నాయి. అట్లాంటివోట వీరికి, కాలేజీలో, విశ్వవిద్యాలయాలలో బహుళ ఉద్యోగాలలో కూడా, వారి ప్రతిభలో ప్రసక్తిలేకుండా, రిజర్వేషన్లు వున్నాయి. దీనికిగా వీరికి తమ ప్రయత్నం చేత పైకి రావాలనే ఆసక్తిలేదు; తెల్లవారు వీరిని పైకి రానివ్వరు. నీగ్రోల మధ్య తెల్లవారి మధ్య ఒక విశ్వర్ణం శత్రుభావం గోచరిస్తుంది. ప్రపంచ యుద్ధాల తరువాత బాయ్ ఆఫ్‌స్టాంగ్ అనే బాక్సర్‌లో ప్రారంభించి. వీరిలో కొందరు క్రీడాయస్సుగా ఉన్న తెల్లవారి మీద కసితో మిసిమిలుగా మారే ఒక [illegible] రక్షిత రాష్ట్రాలలో [illegible] ఉండటంలో [illegible] సమస్యలు కొన్ని అమెరికాకు భారత దేశానికి సమానంగా ఉన్నట్లు గోచరిస్తాయి.

శివారెడ్డి పద్యాలు

ఇడ్లి, దోశ, పూరి

ఇడ్లి అప్పట్లో తిన్నబోసుంది
ఇడ్లి, దోశ, పూరి ఇట్టాంటివి
అరగించవోవిడి, అయినట్లు పొయినట్లు
యింత మాత్రమునకు యా రీతుల్లో

కట్టుకున్న భార్య

మిట్టమధ్యాహ్నం, పెద్ద హోటలు ప్రవేశించి
గోతికూర్చుంది గ్రీష్మగారు
కట్టుకున్నభార్య కడతేరిపాయ్యాక
ఉంది చేసేదేంది? బంత ప్రతిరూ!

గ్రామీణ పాఠశాలలు

కూరుగుడ్డ కొరకు కుమిలి పోతుపుంటె
గ్రామీణ పాఠశాల్లు, గవర్నమెంటు
పిల్ల పిడుగులుంటింది, నెలనెలా జీతాలు
యివ్వరంటా, స్వాతంత్ర్యమిని గాదు!

పంచాంగం

పుష్యమి కార్తె

16 తెది శనివారం రాత్రియాన పుష్యమిపము, కర్కాటక సూర్య సంక్రమణము

19 తెది మంగళవారం తొలి ఏకాదశి

20 తెది బుధవారం పుష్యమి కార్తె ప్రారంభం.

జూలై తిథులు

తె16	శని అష్టమి	రా.గ. 4.36 వ
తె 17	ఆది నవమి	రా.గ. 2.10 వ
తె 18	సోమ దశమి	ప.గ. 11.40 వ
తె 19	మంగళ ఏకాదశి	ఉ.గ. 9.20 వ
తె 20	బుధ ద్వాదశి	ఉ.గ. 6.58 వ
	తదుపరి త్రయోదశి	రా.గ. 4.45 వ
తె 21	గురు చతుర్దశి	రా.గ. 3.00 వ
తె 22	శుక్ర పూర్ణిమ	రా.గ. 1.31 వ

స్థానపాకుల శ్రీనివాసులు ఎం.ఏ

నెల్లూరు బజారు

మొలగొలుకులు

9672	3,500/-
9674	3,800/-
ఒఎల్ 20	3,100/-
సన్నాల (కొత్తవి)	2,800/-
5656	3,100/-
రవ్వం బస్తా (70 కిలోలు)	540/-
బంగారు నవర (8 గ్రా)	3,480/-
పంచి (10 గ్రా)	72/-

ఇల్లు అమ్మబడును

నెల్లూరు లో N.G.O. కాలని 60' x 40' ఫీట్లు క్రొత్తగా నిర్మించిన వాసు ఫుల్ గ్రౌండ్, పిల్లర్ రూమ్ L ఆకారపు హాల్ వెడల్పు గల రేకులవ్వ రైల్ ధారుగా, 161/2 అంతరములు కల్గుటకి, వాసుగా వైపుగా వెళ్లు కాంపౌండ్ గోడ గల ఇల్లు అమ్మబడును గలదు. సంప్రదించుడు

ఫోను నంబరు : 29058

డబ్బింగ్ హక్కుల కోసం తెలుగు నిర్మాతలు రారేమి?

తెలుగు చిత్రాల సంఖ్య తగినందున తామెక్కువగా నష్టపోతున్నట్లు తమిళ నిర్మాతలు వాపోతున్నారు. "మా చిత్రం ఎలా అవుతుందో చెప్పలేరుగు. కాని, తెలుగు పునర్నిర్మాణ హక్కులు అంటూ దాదాపు 20-25 లక్షలు మాకు ముందుగా అందుతుండేవి. ఆ గ్యారంటీ ఇప్పుడేది? అసలు తెలుగు వారిని నమ్ముకునే మేము ఎక్కువ చిత్రాలు నిర్మించడం మొదలెట్టాం. ఇటీవల రీమేక్ హక్కుల కోసం తెలుగు నిర్మాతలు రాక పోవడంతో మేము నట్టేట మునిగి పోయింది. ఇది వరకు మేము కొత్త చిత్రానికి ప్రారంభోత్సవం చేశామంటే చాలు - మా ఆఫీసుల చుట్టూ తిరిగే వారు. ఇప్పుడు మేము తిరిగినా తెలుగు నిర్మాత కనిపించడం లేదు. ఇక మా గతి ఏమిటి? "అంటూ దాదాపు వాపురు మన్నారు ఒక పేరు మోసిన తమిళ నిర్మాత.

నిరవధిక సమ్మె

చలన చిత్రాలకు ప్రభుత్వం నంది అవార్డుల ప్రదానోత్సవ సందర్భంలో ప్రకటించిన నూతన విధానం ఏమాత్రం లాభదాయకంగా లేదని నిరసన తెలియజేయడానికి జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా 'చిత్ర పరిశ్రమ' బంద్ పాటించిన విషయం అందరికీ తెలిసిందే. ఆరోజు ఊరేగింపుగా వెళ్లి ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండం పరిశీలించ బడని పక్షంలో జూలై 21 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి నిశ్చయించినట్లు ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ ఛేంబర్ ప్రెసిడెంట్ వి. దొరస్వామిరాజు ప్రకటించారు. ముఖ్యమంత్రికి ఇంతకన్నా ముఖ్యమైన సమస్యలు ఇంకా ఎన్నో వున్నాయి!



ఖైదీ నంబర్ వన్ చిత్రంలో సుకన్య, రఘు

న్యాయరక్షణ: మంచి సందేశం!

గిద్దలూరు గోపాలరావు

నాలుగు పాదాల మీద నడవ వలసిన న్యాయం, ఈనాడు ఒక్క పాదం మీద కూడా నడవడంలేదు. స్వార్థ పరులు దానిని నడవనివ్వడం లేదు. అందువల్లనే మానవత్వం కృశించి రాక్షసత్వం విజృంభిస్తూవున్నది. మత కలహాలు చెలరేగుతున్నాయి. రక్తపాతాలు జరుగుతున్నాయి. అన్యాయం, అక్రమం వీర విహారం చేస్తున్నాయి. ప్రజా క్షేమం పరిరక్షించ వలసిన అధికారులు, అమ్ముడుపోతున్నారు. రౌడీయిజం రాజ్యమేలుతూ వున్నది. కొద్దో గొప్పో రౌడీ అనిపించుకోనిదే నేటి సమాజంలో జీవించడం దుర్భరమనిపిస్తూ వున్నది. ప్రజా రక్షణ కోసం నియమింపబడ్డ పోలీస్ అధికారులు వారి విద్యుక్త ధర్మాన్ని, చట్టరీత్యా నిర్వహించిననాడు న్యాయానికి పరిపూర్ణమైన రక్షణ కలుగుతుంది. ఈ సందేశాన్నే తరణి దర్శకత్వంలో ఎం. శంకరరెడ్డి నిర్మించిన 'న్యాయ రక్షణ' చిత్రం అందిస్తుంది. పోలీస్ అధికారులు నీతి, నిజాయితీతో క్రమ శిక్షణపై నిలబడి ఉద్యోగం చేసిననాడు మానవతా లక్షణాలన్నీ సమాజంలో సుస్థిరంగా వెలుగొందుతాయని చిత్ర కథకుడు నేతాజీ వాదన. తన వాదనను బలపరుస్తూ కథలో విజయ్ (అరుణ్‌పాండ్యన్) అనే సబ్ ఇన్స్‌పెక్టర్‌ను రూపొందించాడు. ఆ అధికారికి ఉచితమైన ఉద్యోగ ధర్మాన్ని, బుద్ధి బలాన్ని, కండ బలాన్ని, నైతిక బలాన్ని సమకూర్చాడు. రాక్షస గణాన్ని సంహరించేందుకు విశ్వామిత్రుడు శ్రీరామునికి దివ్యాస్త్రాలను బహూకరించినట్లుగా మంత్రోపదేశం చేశాడు.

ఉచితంగా ఉద్యోగం చేస్తున్న విజయ్‌కు శత్రువు లెక్కువయ్యారు. మొదటి శత్రువు స్వార్థపరులకు తన భాకీ గుడ్డలు తాకట్టు పెట్టిన తన పై అధికారి డియస్పీ ఆ తర్వాత సింహాచలం (కాస్ట్యూమ్ కృష్ణ).

కొంత 15 పేజీలో

పదమూడేళ్ల తర్వాత ప్రతిబింబాలు విడుదల

"అక్కినేని 'బాలరాజు' విడుదల సమయంలో నేను జన్మించినందున నా పేరు 'రాజా' అయింది. ఆ మహానటుడ్ని అమితంగా అభిమానించే వారిలో నేను ముఖ్యుడ్ని. ఇరవై ఏళ్ల క్రితం ఆయనకు నెల్లూరులో మా బాబాయి కనకాభిషేకం చేసి, భారీ ఎత్తున సన్మానించారు. ఇటీవల నేను మద్రాసులో 'బంగారు కుటుంబం' విజయోత్సవ వేడుకలు చూసినప్పుడు ఆ ఆడిటోరియంలోనే అక్కినేని, జయసుధ నటించిన 'ప్రతిబింబాలు' చిత్రం విజయోత్సవం జరిగితే ఎంత బాగుంటుంది అనుకున్నాను," అన్నారు- 1982 సెప్టెంబర్ 4న ప్రారంభమైన 'ప్రతిబింబాలు' చిత్రం విడుదలవడానికి సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రముఖ నెల్లూరు వాణిజ్యవేత్త చెవులరాజా. గత పదమూడేళ్లుగా ఈ చిత్రం విడుదల కాకుండాడా నిల్చిపోయి వుంది. ఇన్నేళ్ల తర్వాత దీన్ని బయటకు తీయడం పెద్ద సాహసమే! ఈ చక్కని కుటుంబ కథా చిత్రంలో అక్కినేని సరసన జయసుధ, తులసి నాయికలు. సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు. "భైరవ ద్వీపం", కమలహాసన్ చిత్రం దిగ్విజయం సాధించడంతో సింగీతంకు మంచి ఊపు వచ్చింది. కాని, ఈయన ఇతరుల వలె ఒకేసారి ఎక్కువ చిత్రాలు ఒప్పుకోడు. నిలువుని నీరు త్రాగే రకం! అందుకే క్వాలిటీ చిత్రాలు ఇవ్వగల్గుతున్నాడు. ఈయన దర్శకత్వం వహిస్తున్న రాజేంద్రప్రసాద్ "మేడమ్" చిత్రం చాలా బాగా వచ్చిందంటున్నారు.

సెప్టెంబర్ 20న అక్కినేని 72 వ జన్మదినోత్సవ సందర్భంగా "ప్రతిబింబాలు" విడుదలవ బోతోంది!

నమోదు చేయబడిన కొన్ని విచిత్రమైన టైటిల్స్

అయ్యప్ప మూవీ క్రియేషన్స్ "శృంగారపురం ఒక కిలో మీటర్", సుజాత ఆర్ట్ ప్రొడక్షన్స్ "పెళ్ళానికి పెళ్లిమాపులు" సంచలన చిత్ర ఇంటర్నేషనల్ (నెల్లూరు) 'ఎన్నికలు...ఎన్నికలలు...ఎన్నికల్లల్సు' లక్ష్మీసాయి ఫిలిమ్స్ "కూతురి మొగుడు-మామకు యముడు", హరిత ఇంటర్నేషనల్ "రియల్ హీరో"

హిందీలో కృష్ణ యమలీల!

కృష్ణ సమర్పించే పద్మాలయ స్టూడియోస్ హిందీ "యమలీల" చిత్రంలో గోవిందా నాయకుడు. అస్రానీ చిత్రగుప్తుడు. కాదర్‌ఖాన్ సంభాషణలు వ్రాసి దర్శకత్వం వహిస్తూ యముడి పాత్ర కూడా పోషిస్తారు. నవంబర్‌లో సెట్స్‌కు వెళ్తుంది. తమిళంలో క్యాటగడ్డ ప్రసాద్ నిర్మిస్తారు.

పొలం (చేపల గుంటలు) అమ్మకం

నెల్లూరుకు 5 కి.మీ. దూరంలో ముత్తుకూరు రోడ్డు, వావిలేటి పాడు గ్రామంలో 25 ఎకరాల మాగాణి చేపల చెరువులు చేసిన పొలం పుష్కలమైన నీటి వసతి, పంపులతో అమ్మబడును. వివరాలకు సంప్రదించండి.

బండి రామస్వామిరెడ్డి - నెల్లూరు
ఫోన్: 23280, 23886

C & B బిల్డర్స్

పోలీస్ ఆఫీస్ సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు - 3.

నెల్లూరు టౌన్ సెంటర్, దర్గామిట్ట, పోలీస్ ఆఫీస్ సెంటర్ అన్నిటికి అందుబాటులో, C & B అపార్ట్‌మెంట్స్‌లో అధునాతనమైన ఈ క్రింద తెలిపిన డీలక్స్ ఫ్లాట్స్ అమ్మబడును.

గ్రౌండ్ ఫ్లోర్ — 3 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ - 1 సుమారు 1600 చ.అ విస్తీర్ణం.

ఫోర్త్ ఫ్లోర్ — 2 బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్స్ - 2 సుమారు 941, 827 చ.అ విస్తీర్ణం

సౌకర్యాలు

- అన్ని ఫ్లాట్లలో మునిసిపల్ నీటి సౌకర్యం
- రోజంతా నీటి సౌకర్యం
- లిఫ్ట్ సౌకర్యం
- గ్యారేజ్ సౌకర్యం

ఇంకా అన్ని అధునాతన సౌకర్యాలు వున్నవి.
వివరాలకు వెంటనే సంప్రదించండి.



ఫోన్ : 27354
జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-

స్కూలు బ్యాగ్ ఉచితం
మా విజయ స్పెషల్&డీలక్స్
వక్కపొడి 1 కిలో కొన్నవారికి స్కూల్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వబడును.
ఈ అవకాశం 31-7-94 వరకు మాత్రమే.
విజయ వక్కపొడి
...నెల్లూరు. ఫోన్ : 23372

ఇల్లు అమ్మబడును
మంచి వ్యాపార కూడలి అదారి వీధిలో డోరు నెం. 13/334 గల యింటిలో (జ్యోతి కాన్వెంటు స్కూలు ఎదురుగా) ఒక భాగం 16 అంకణముల స్థలంలో క్రింద పైన కలిపి 19 అంకణముల కట్టుబడి గల యిల్లు అమ్మబడును.
వివరములకు
రాజేశ్వరి పేపర్ ఎంపోరియం
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 25605

రాజమండ్రి సబ్ జడ్జి కోర్టులో
S.C. 285/93

Between:
పైలవరపు అనుపమ -వాది
&
M.V. సత్యనారాయణమూర్తి
6-8-9, టి. నగర్, రాజమండ్రి
- 2వ ప్రతివాది

పై నంబరు దావా 2వ ప్రతివాది నోటీసు నిమిత్తం 21.7.94 తేది వాయిదా అయి వున్నది. కావున 21.7.94 తేది ఉదయం 10.30 గంటలకు 2వ ప్రతివాది స్వయముగా గానీ ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై అక్షేపణలు ఏమైనా వున్న ఎడల తెలియ జేసుకొన వలెను. లేని ఎడల 2వ ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.

ద్వారా వీరాజా
Advocate for Plaintiff

కాకినాడ ... మోటర్ ఆక్సిడెంట్సు క్లెయిమ్స్ ట్రిబ్యునల్ వారి కోర్టులో
M.V.O.P. 1068 /93

Between:
2- పల్లి అప్పారావు -పిటీషనరు
మరియు
బెండపూడి దుర్గప్రసాద్ వగైరా
-రెస్పాండెంట్లు

రెస్పాండెంటు1: బెండపూడి దుర్గ ప్రసాద్, S/o. సుబ్బయ్య A.P. 37 U 111I వేన్ ఓనర్ ఏలూరు ప.గో. జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామ కాపురస్థులు మోటుపల్లి అప్పారావు వేన్ AP37 U1111 ఏక్సిడెంట్‌లో పేయి విరిగి పోయి నందున పిటీషనరు. రెస్పాండెంట్ల వల్ల రూ. 50,000/- కాంపెన్సేషన్ ఇప్పించవలెనని పై కెంటుకున పిటీషన్ దాఖలు చేసినందున అందు 1వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం 22.7.94 తేదీ వాయిదా ... వాయిదా తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకొనుటలో విఫల పరోక్షమందు తీర్మానం చేయబడును.

కొల్లా వీరాజా
పిటీషనరు తరఫు అడ్వొకేట్ ప్రతినిధి

జనవాణి

(3 పేజీ తరువాత)

తోలి దేవాలయాధికార్లు ఖర్చు చేస్తారు. అందువల్ల ఆ పద్ధతి సమ్మదాయకం. శ్రీ అరణి కందప్ప మేస్త్రి ధర్మ సత్రానికి 1880 జనవరి 20 తేది సోమవారం నాడు కీర్తిశేషులు అరణి అచెప్ప మేస్త్రి కుమారుడు అరణి కందప్ప మేస్త్రి శంకుస్థాపన చేశారు. 1972లో వెలువరించిన దేవాలయాల డైరెక్టరీలో సత్రానికి సంతపేటలో 11 పాపులు 930 అంకణాల ఖాళీ స్థలం వుంది. అప్పుడే 64 వేల ఆదాయం వస్తున్నట్లు వుంది. ఆరోజుల్లో రంగనాథుని దర్శనార్థమై వచ్చే భక్తులు, కన్నికలాస్పత్రికి వచ్చే రోగులు ఈ సత్రాల్లో బస చేసే వారని వ్రాసి వుంది. ధర్మస్థలంగా పేరొందిన నెల్లూరులో ఎన్నో సత్రాలున్నాయి. సవాబు పేటలోని కామిశెట్టి ఆదిశేషయ్య శెట్టి సత్రం, పొందు రంగ అన్నదాన సత్రం, తిప్పరాజా వెంకటసుబ్బయ్య సత్రం, నవాబ్ పేటలోని పత్తివారి సత్రం, ఉస్మాన్ సాహెబ్ పేట లోని సత్రాలకు కొన్ని ఆస్తులు, ఆదాయాలు వున్నాయి. వీటిని ప్రభుత్వ పరం చేయడం శ్రేయోదాయకం కాదు. నీతి, నిజాయితీ కల్గి, దాతృత్వం చేయగల్గినట్టి ధర్మకర్తలను ఎంచుకుని ప్రజాహిత కార్యాలు కొనసాగించాలేకాని ఆస్తులు అమ్మకూడదు.

-ప్రొఫెసర్ యం. అచ్చిరెడ్డి.
హైదరాబాదు.

అంధకారంలో భక్తవత్సలనగర్

రాత్రి సమయంలో భక్తవత్సల నగర్‌కు పోవాలంటే భయం కలుగుతున్నది. ఈ ప్రాంతంలోని విద్యుత్ స్తంభాల కుండే ట్యూబు లైట్లను మూడు సంవత్సరాల క్రిత తీసివేసి కాంతినిచ్చే హాలోజెన్ లైట్లు వేశారు. నాలుగు నెలల తరువాత ఆ లైట్లు కాలి పోయాయి. మదర్ థెరిస్సా హోం ప్రాంతంలో చిమ్మ చీకట్లో ప్రతిరాత్రి పాదచారులు పడే పాట్లు వర్ణనాతీతం. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. మునిసిపల్ కమీషనర్ గారైనా శ్రద్ధ వహించి భక్తవత్సల నగర్ ప్రాంతీయుల సమస్యలను తీర్చాలని మనవి.

నెల్లూరు. -ఎన్. ప్రద్యుమ్నకుమార్.

టెలిఫోన్ల అప్లికేషన్లకే గతిలేదు!

1995 ఏప్రెల్ నెలకల్లా అడిగిన వెంటనే వినియోగ దారునికి టెలిఫోన్ ఇస్తామని కేంద్ర టెలి కమ్యూనికేషన్ల మంత్రి ఇటీవల ప్రకటించారు. అప్పటి సంగతి దేముడెరుగు; ప్రస్తుతం నెల్లూరు డివిజన్ ఆఫీసులో కొత్త టెలిఫోన్ కనెక్షన్‌కు అప్లికేషన్ పెడదామంటే స్టాకు లేదంటున్నారు. అప్లికేషన్ల పరిస్థితే ఈ విధంగా తగలడితే ఇక ఫోన్ల పరిస్థితి ఏ విధంగా వుంటుందో చెప్పనక్కరలేదు. మంత్రుల ప్రకటనలకు వాస్తవానికి ఎంత తేడా వుంటుందో ఈ విషయాన్ని వుదాహరణగా తీసుకుంటేచాలు.

నెల్లూరు. -వి. వెంకారెడ్డి.

పెన్షనర్లకు షెల్టర్

నెల్లూరు సబ్ ట్రెజరీలో అటు రాష్ట్ర పెన్షనర్లు ఇటు సెంట్రల్ పెన్షనర్లు కొన్ని వేల మంది ప్రతి నెలా పెన్షన్ తీసు కుంటుంటారు. రద్దీ సమయాల్లో మధ్యాహ్నం మూడు, నాలుగు గంటల వరకు వేచి వుండవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. పెన్షనర్లు ఎండాకాలంలో ఎండకు వానాకాలంలో వానకు యిబ్బంది పడుతూ వుండాల్సిందే గానీ నిలవ నీడ లేదు. ట్రెజరీ ప్రాంగణంలో ఒక షెల్టర్ నిర్మిస్తే ఎంతగానో పెన్షనర్లకు సహాయ పడినవారవుతారు. కలెక్టర్ గారు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని మనవి.

నెల్లూరు. -టి.వి. నారాయణ

కావలి టెలికాం గోతులు

టెలికాం శాఖ, టెలిఫోన్ కేబుల్ వేయడానికి త్రవ్విన గోతులు చాలా రోజులుగా పూడ్చిన పాపాన పోలేదు. నిర్లక్ష్యపు త్రవ్వకాలవల్ల చాలా ప్రాంతాలలో మునిసిపల్ నీటి పైపులు పగిలి, మురికినీళ్లు కొళాయిల్లోకి వస్తున్నాయి. దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం వుంది. టెలికాం శాఖ, మునిసిపల్ శాఖ శ్రద్ధ వహించి గోతులు పూడ్చించి, ప్రజారోగ్యాన్ని, సంక్షేమాన్ని చూడవలసిన అవసరం ఎంతైనా వుంది.

కావలి. -కె.సుజాత నాగరాజరావు

లంచాలమయమైన గృహ నిర్మాణ శాఖ

హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు ప్రభుత్వ రుణ సహాయంతో ఇళ్లు నిర్మించే పథకం ప్రభుత్వ ఉద్యోగుల పాలిట వరప్రసాదమనే చెప్పాలి. ఈ పథకం వల్ల ప్రభుత్వం చేత ఇవ్వబడిన సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు గ్రామాల్లో 8 వేలు పట్టణాలలో 13,500 రూపాయలు రుణంగా ఇస్తున్నారు. ఈ మాత్రం సరిపోక ఇళ్లు కట్టుకునేవాళ్ళు మరో 8 వేలు భరించ వలసి వస్తున్నది. ఈ రుణం శాంక్షన్ కావాలంటే ముందుగా శాసన సభ్యుని సలహాపై 361 రూపాయలు హౌసింగ్ కార్పొరేషన్ పేర డి.డి. కట్టాలి. అక్కడ నుండి ఈ అప్లికేషన్లు రీజినల్ జాయింట్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపి ప్లాను ఆమోదింప జేస్తారు. రీజినల్ డైరెక్టర్ ఆఫీసులో సర్వేయరు మొదలుకొని ప్రతి ఒకరికి కొద్దో గొప్పో లంచం ముట్టచెబితే గానీ అనుమతి ఇవ్వడం లేదు. లేకుంటే మంజూరుకు ...లో సమయం తీసుకుంటున్నారు. కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం తాపత్రయ పడుతున్నా ఉద్యోగస్తుల్లో మాత్రం కనికరం లేదు. ఈ శాఖకు కర్తయైన మంత్రి పెంచలయ్య గారు కూడా ఈ స్థితి వుండడం బాధాకరం. పేదల గృహ నిర్మాణానికి రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆమోదం ఎందుకో అర్థం కావడం లేదు. మంత్రిగారు ఈ నిబంధనలు సడలింప చేసి న్యాయం చేస్తారని ఆశ.

నెల్లూరు -పి.వి.రమణయ్య

కంకర సప్లయర్ల దోపిడి

నేను ఈ మధ్య బావికి వరలు స్వంతంగా పోయించుకుందామని 1/4 అంగుళాల కంకర ఒక అర యూనిట్ పంపమంటే క్రిషి టిల్లర్‌లో పంపారు. టిల్లర్ ట్రైలర్ సైజు చూడగా 36.ఘ. అ. మాత్రమే వున్నది. ఏమయ్యా ఇంత తక్కువ తెచ్చావు అని అడిగితే మా ట్రైలర్ సైజంతే. కావాలంటే మీకు కంకర పంపిన వారిని అడగమన్నారు. కంకర పంపినతన్ని అడిగితే ... ప్రతిసారి తక్కువ లేకుండా వంద వందల ... అరయూనిట్‌కు బదులు 36.ఘ మాత్రమే తోలి అర టన్నుకు బాడుగ తీసుకున్నారు. ఇళ్లు కట్టుకుంటున్న మధ్యతరగతి వారు ఈ గోల్మాలేను, ఈ దోపిడిని గమనించి మీరు కోరినంత వస్తే చెల్లిస్తే డబ్బివ్వండి.

నెల్లూరు -యం. అలీ.

రూపాయలకు భూములను యాలం పాడినారని తర్వాత యీ సంవత్సరం పంట 23 పుట్లను గూడ యాలంపాటలో చేర్చినారనే నింద జిల్లాబోర్డు ప్రెసిడెంటుమీద మోపబడింది.

అప్పుడు విచారించగా ఆ ప్రకారం మక్తాతో చేర్చి యాలంపాట ఖాయంజేయుమని నన్నపురెడ్డి కృష్ణారెడ్డి జిల్లా బోర్డుకు అర్జీపెట్టినట్లున్ను ఆ మక్తాకున్ను, యాలం పాటకు సంబంధంలేదని జిల్లా బోర్డువారు తిరుగునోటీసిచ్చినట్లున్ను తెలుస్తున్నది. మధ్య యిన్ని కిల్బిషాలు జరిగినా కథ సవ్యంగా నడుస్తున్నందుకు సంతోషం.

అవీ-ఇవీ

నోట్లసృష్టి గోసతో మోసం జరిగిందని ఒక వ్యక్తి పోలీసు రిపోర్టు చేశాడని, ఈ సందర్భంలో సత్తెనపేట రాజరత్నం, వెంకయ్య అనే వ్యక్తులను అరెస్టుచేసి జామీనుమీద వదిలారని వింటున్నాము. దీని వివరాలింకా తెలియలేదు.

ఈ విషయంలో పోలీసు వారికి గట్టిగా ఒకమాట పుతున్నాం. వ్యక్తులెవరో మాకు తెలియదుగాని, ఈ కరెన్సీనోట్ల సృష్టిమోసం యీనాటి కాదు. చాలా రోజులుగా వింటున్నదే. ఇదివరకు ఎందరో మోసపోయినారు. ఎవరూ బైట చెప్పుకోరు. దొంగకు తేలుకుట్టినట్లు గప్‌చిప్‌గా వుండి పొయ్యేవారు అందువల్ల బైటకు రావడంలేదు. ఇది పోలీసువారి చెవికి గూడా అనాదిగా వస్తున్న విషయమే. యస్.బి. బ్రాంచివారు కాంగ్రెసువారిని పట్టుకుందామనే ధ్యానమేగాని యిలాంటి మోసగాండ్ల జోలికి పొయ్యేరకం గాదు అంత సమర్థులూ గూడా కాదేమో?

50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాత

నెల్లూరు ముచ్చట్లు

లక్షదానానికి -తూటు

తే30-6-44ది జమీన్‌రైతులో నన్నపరెడ్డి కృష్ణారెడ్డి 66300

సంస్మరణ



ఏనుగ నరహరిరెడ్డిగారు
గూడూరు
మరణం: 18.7.1957
వారిని సంస్మరించుకుంటూ
-కుటుంబసభ్యులు



కాటంరెడ్డి గోపాలరెడ్డి కుమార్తె పెండిన్ని రవీంద్ర వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

అప్రోచ్ రోడ్లకు 30 లక్షలు మంజూరు!

విజయమహల్ గేటు వద్ద నిర్మించిన బాక్స్‌టైప్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి 30 లక్షల రూపాయలు మంజూరైనట్లు మునిసిపల్ కమీషనర్ కెప్టెన్ డి.వి.రెడ్డి చెప్పారు. బాక్స్‌టైప్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినందున బ్రిడ్జి లోపల వర్షపు నీరు నిలబడకుండా వుండేందుకు ఆరు లక్షల రూపాయలతో పైపు లైను నిర్మాణం కూడా చేపడుతున్నారు. ఇప్పటివరకు కేటాయించిన మొత్తాలకే గాక అదనపు పనులకు 7.81 లక్షల రూపాయల అంచనాలు టెక్నికల్ శాంక్షన్లు దాటి టెండర్ల వరకు వచ్చినట్లు కమీషనర్ వివరించారు. కాబట్టి అతి త్వరలోనే విజయమహల్ గేటు బాధితులు బాక్స్‌టైప్ బ్రిడ్జి గుండా ప్రయాణించవచ్చు.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం

జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నెల్లూరులో జరిగాయి. అధ్యక్షునిగా ఇస్కా సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షునిగా నిడిగంటి రవీంద్రరావు, కార్యదర్శిగా మోపిడి వెంకటేశ్వరరావు, సహ కార్యదర్శులుగా డి.మునిరత్నం, ఎస్.పెంచలయ్య, కోశాధికారిగా ఆర్. దశరథ రామిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గానికి ఓ.హెచ్. వెంకట సుబ్బయ్యను నామినేట్ చేయడం తోపాటు మరో నలుగురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

రోటరీకి కొత్త కార్యవర్గం

నెల్లూరు రోటరీ క్లబ్ సభ్యులు రోటరీ కళ్యాణ మండపంలో సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె.బాల సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కె.బాల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షునిగా ఎం.ధర్మారెడ్డి, సహాయ కార్యదర్శిగా వి. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా ఎం.కోటారెడ్డి, సార్జెంట్ ఎట్ ఆర్మ్స్‌గా జితేంద్రబాబు ఎన్నికయ్యారు.

కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు

1993-94 సంవత్సరంలో 7, 10తరగతులు పాసైన కార్మికుల పిల్లలకు కార్మిక శాఖ స్కాలర్‌షిప్పులు అందజేయనున్నది. నెల్లూరులోని సహాయ కార్మిక కమీషనరు కార్యాలయంలో దరఖాస్తులు తీసుకొని, మార్కుల జాబితా నకళ్లను వాటికి జతపరచి, గెజిటెడ్ అధికారిచేత సంతకం చేయించాలి. వీటిని తమ కార్యాలయంలో అందజేస్తే హైదరాబాద్ పంపి స్కాలర్‌షిప్పులు మంజూరు చేయిస్తామని సహాయ కార్మిక కమీషనర్ లక్ష్మీనారాయణ తెలుపుతున్నారు.

ప్రజారోగ్య ఉద్యోగుల మహాసభలు

ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వైద్య వుద్యోగుల యూనియన్ 13 వ జిల్లా మహాసభలు 17 తేదీ ఎన్.జి.ఒ. హోమ్‌లో జరుగనున్నాయి. ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హెచ్. కురేషి మహాసభలను ప్రారంభిస్తారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాఘవయ్య అధ్యక్షిస్తారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కుమారి చిన్నక్క, ఎమ్మెల్యేలు వి.వి.రెడ్డి, సి.వి. శేషారెడ్డి, జడ్పీ మాజీ అధ్యక్షులు ఆనం చెంచుసుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జి.సి.నారాయణ, కార్మిక నాయకులు టి.వాసుదేవరావు, కె.మల్లారెడ్డి, డి.దుర్గాప్రసాద్, అంకేశ్వరరావు, అబ్దుల్ ఖుద్దూస్ తదితరులు పాల్గొంటారని జిల్లా కార్యదర్శి పి.కోటయ్య తెలిపారు.

పాలధర ఇకనుండి లీటరు 8 రూపాయలు

జిల్లాలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడంతో నెల్లూరు డెయిరీ, చిత్తూరు డెయిరీపై ఆధారపడ వలసిన దుస్థితి దాపురించింది. దీనివల్ల లీటరు పాలధర 15 తేది నుండి ఎనిమిది రూపాయలు చేస్తున్నట్లు సమాఖ్య జనరల్ మేనేజర్ తెలుపుతున్నారు. డెయిరీ ఛైర్మన్ రైతులకు రుణాలు, ప్రత్యేక సదుపాయాల పథకం ప్రారంభించినా, పొదుగు ఒట్టిపోతే ఎవరేం చేస్తారు ?

వరకట్నం రూపుమాపాలి

సౌదాగర్ మహబూబ్‌ఖాన్ వారసులు తాము స్థాపించి వున్న సోషల్ ఎయిడ్ ట్రస్ట్ ద్వారా గత 11 ఏళ్లుగా పేదలకు చేస్తున్న ఉచిత వివాహాల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా దిగ్విజయంగా పూర్తి చేశారు. 10 తేది ట్రైకన్ రోడ్డులోని షాది మంజిల్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి ఎం.కె.బేగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసారి 10 మంది ముస్లింలు, ఐదుగురు హిందూ వధూవరులకు వారి సాంప్రదాయ బద్ధంగా వివాహాలు జరిపించి, కొత్త కాపురానికి కావలసిన వస్తువులు కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి బేగ్ మాట్లాడుతూ ఇటువంటి సామూహిక వివాహాలు చూడడం తనకిదే మొదటి సారని చెప్పారు. వరకట్నం సామాజిక రుగ్మతగా తయారైన ఈ రోజుల్లో ఈ దురాచారాన్ని రూపు మాపేందుకు ధనవంతులే ముందుకు వచ్చి కట్నం తీసుకోవడం మానివేయాలన్నారు. అట్టడుగు వర్గాల వారిలో చాలామంది తమ పిల్లలకు కనీసం మూడు పూటలా తిండి కూడా పెట్టలేని స్థితిలో వున్నారని, వారి పెళ్లిళ్లకు కట్నాలు, కానుకలు ఎక్కడనుండి తెస్తారని ఆవేదన చెందారు. ఒక మంచి పని చేస్తున్న సోషల్ ఎయిడ్ ట్రస్ట్‌ను మంత్రి కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అబ్దుల్లాఖాన్, రజియా బేగం, ప్యాట్రెన్ ఛీఫ్ జౌహర్ ఉస్మాన్ అలీఖాన్ కూడా పాల్గొన్నారు.

చిత్రసమీక్ష

13 పేజీ కొరవ

దామోదరం(నర్రా), వెంకటాద్రి (ఎవియస్), అనే పేరు మోసిన దుష్టత్రయం. ఈ దుష్టత్రయం దుర్మార్గులు రంగారావు (సోమయాజులు) అనే శ్రీమంతుని ఆస్తి పాస్తులను మోసంతో అపహరించడంలో, ప్రాణంభయంతో తర్వాత దుష్టత్రయంగా పేగింటి దుర్మార్గాలు మితిమీరిపోతాయి. విజయ్ తనసేత. విజాయితీకను అయుధాలుగా వుంచుకుని అటు నియస్సీ భరతం పట్టారు. ఇటు దుష్టత్రయం ఆట కట్టిస్తారు. అన్యాయాన్ని హతమార్చి న్యాయానికి రక్షణ చేకూరుస్తారు.

కక్ష సాధింపు చర్యలుగా సబ్ ఇన్స్‌పెక్టర్ భార్యను దుష్టత్రయం, డియస్పీ అండతో అపహరించి వేశ్యాగృహాల పాలు చెయ్యడంవంటివి కొన్ని కథలో కనిపిస్తాయి. బాబూమోహన్, సుధాకర్‌లను హాస్యానికి ఉపయోగ పెట్టుకున్నారు. కాని వారి ప్రయత్నం నిరుపయోగమైంది.

ఈ చిత్రంలో దౌర్జన్యాలు, కొట్లాటలు, ఎక్కువగా చోటు చేసుకున్నాయి. వాటిని అరికట్టడంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తన కండబలాన్ని గొప్పగా ప్రదర్శించాడు. అరుణ్ పాండ్యన్ వేగంగా ఫైటింగులుచేసి రసానందం కల్పించాడు. కార్తిక్ కెమెరా ఆ రసపట్టు దృశ్యాలను రసరమణీయంగా చిత్రీకరించింది. రసకుందాయంలో శ్రీకాంత్(శ్రీకాంత్) కావ్య(సురభి) ల ప్రేమ వ్యవహారాన్ని, మనోజ్ సంగీతంతో కూడుకున్న పాటల సమయం, సందర్భాలను కూడా ఆనంద దాయకంగా చూపింది.

దర్శకుడు కథను మంచి మెలికలు త్రిప్పి నేర్పుగా చూపాడు. సన్నివేశాలు వేగంగా నడిపాడు. యమున, శ్రీకాంత్ ప్రియురాలుగా సురభి చక్కగా నటించారు. నర్రా, కాస్ట్యూమ్ కృష్ణ విలనీ బాగుంది. ఎవియస్ హాస్యంతో మిళితం చేసి ప్రదర్శించిన విలనీ కొత్త ధోరణిలో ఆనందంగా వుంది. సుధాకర్ మాటల ధోరణి వెగటుగా వున్నది. రూటు మార్చాలి.

వరాలు

(మొదటి పేజీ కొరవ)

వివిధ నియోజక వర్గాల నుంచి కార్యకర్తలు అత్యుత్సాహం చూపినప్పటికీ నియోజక వర్గానికి పదిమంది వంతున మాత్రమే ఢిల్లీ రైలెక్క గలిగారు. ఢిల్లీ ర్యాలీ విషయంలో ముఖ్యమంత్రి అనాసక్తి చూపడానికి కారణం ఏమిటో అంతు బట్టక ఇటు ఎమ్మెల్యేలు, అటు కార్యకర్తలు తలలు బాదుకుంటున్నారు. ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపితే వాళ్లు ఎలాగూ ప్రధానిని కలుస్తారు. కలిసిన వాళ్లను ప్రధాని పరామర్శిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రాష్ట్ర వ్యవహారాలు, వచ్చే ఎన్నికలు, ముఖ్యమంత్రి ధోరణి తదితరాల గురించి ప్రధానికి ఫిర్యాదు చేస్తారేమోనన్న భయం ముఖ్యమంత్రికుంది. అందుకే ఆయన 'జాగ్రత్త' పడి ముందు జాగ్రత్త చర్యగా ఎమ్మెల్యేల్ని అసెంబ్లీ సమావేశాల బంధనంలో వేశారు.

శాసన సభలో కూడా

శాసన సభ వర్షాకాల సమావేశాల సందర్భంగా కూడా ముఖ్యమంత్రి భుజం తడుము కుంటున్నారు. అభద్రతా భావం వల్లనో ఏమో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కూడా ఆయన ఎమ్మెల్యే లందరిచేత 'విశ్వాస ప్రకటన' చేయించుకున్నాడు. నిజానికి ఇటువంటి అవసరమేడీ లేదు. ఎమ్మెల్యేల్లో వున్న అసంతృప్తి లోలోపలి నివురు కప్పి వుందిగానీ ముఖ్యమంత్రిని నేరుగా ప్రతిఘటించే స్థాయిలో లేదు. అయినా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల చేత తిరుగులేని నాయకుడిగా తీర్మానం చేయించుకున్నాడు. ఇటీవలి ముద్రగడ విషయంలో ముఖ్యమంత్రి అనుసరించిన వైఖరికి ఎమ్మెల్యేల చేత జేజేలు కొట్టించు కున్నాడు. ఈ విషయం ముందుగానే పసిగట్టిన మాజీ ముఖ్యమంత్రి డియల్ రవీంద్రారెడ్డి 'జైజై నాదాలు' వినలేక సిఎల్‌పి సమావేశాల్ని బహిష్కరించారు. తమ జిల్లా మంత్రి మైసూరా రెడ్డి తెలుగుదేశం వాళ్లను చేరదీసి తమపైకి ఉసిగొల్పు తున్నారని ఆరోపణ కూడా చేశాడు. అయితే రవీంద్రారెడ్డి ప్రకటనను గురించి ఎవరూ పట్టించుకోలేదు. రవీంద్రారెడ్డికి తమ నాయకుడు వైఎస్ గ్రూపు నుంచి ఎటువంటి మద్దతు దొరక్కపోవడంతో డిఎల్ ఏకాకిగానే ముఖ్యమంత్రి, ఇతర మంత్రులకు వ్యతిరేకంగా ధ్వజమెత్తాల్సి వచ్చింది.

ఫోన్ : 27354
జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-

బలాది లేహ్యం
నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, ఇతర వ్యాధులపై పనిచేయును. శీఘ్రస్ఖలనము, ఉత్సాహమును కలిగించును.
200 గ్రాముల సీసా రూ.40/-లు. ఇంకా ప్రత్యేక ఆయుర్వేద ఔషధములు లభించును.
జనార్ధన ఆయుర్వేద ఫార్మసీ
4/607, ఇస్కాసాహెబు వీధి
నెల్లూరు -524 002.



వేలము ప్రకటన

మేము మిట్సుబిషి శక్తి పవర్ టిల్లర్ మోడల్ C.T. 85 V.W.H. 120 ఇంజను, హెడ్‌లైట్ మరియు టూల్ బాక్సుతో సహా 1992 మోడల్ కండీషన్ గల బండిని వేలము వేయదలచి నాము. బండి బ్యాంకు ఆవరణములో యున్నది. చూడదలచిన వారు బ్యాంకు అధికారులతో మాట్లాడి చూడవచ్చును. వేలము 10.8.84 తేదిన 11 గంటలకు బ్యాంకు నందు జరుగును. వేలము పాటలో పాల్గొన బడువారు 30.7.94 ది సాయంకాలం 4 గంటలలోగా ధరావత్తు సొమ్ము రూ. 1000/- లు చెల్లించి వేలము పాటలో పాల్గొన వచ్చును. వేలము తేది వాయిదా వేయుటకు గాని మరియు రద్దు పరచుటకు గాని మేనేజిమెంటు వారికి పూర్తి అధికారము కలదు.

సెక్రెటరీ

☎ : 23538

NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

రోహిణి నగర్, (ముత్తుకూరు రోడ్) నెల్లూరు. 4.

29th ఇంజనీరింగ్

1994 EAMCET

ఇంజనీరింగ్ మరియు మెడికల్‌లో
అత్యుత్తమ ర్యాంకుల సాధించిన
మా విద్యార్థులందరి
NCS వారి శుభాకాంక్షలు

68th ఇంజనీరింగ్

93rd మెడికల్

LONG TERM
EAMCET - 95

సెప్టెంబరు 10 నుండి క్లాసులు ప్రారంభం

విద్యార్థినీ విద్యార్థులకు
ప్రత్యేక హాస్టలు వసతి కలదు

సీటు కావలసిన వారు రూ. 500/-

M.O./D.D. పంపి రిజర్వు
చేసుకొనవచ్చును.

NCS

K.S. Rao,
Director

SEAT GUARANTEE
INTENSIVE PROGRAMME

EAMCET - 95 లో సీటు రానిచో
కోచింగ్ ఫీజు తిరిగి ఇవ్వబడును.

సీటు కావలసినవారు స్వయముగా
సంప్రదించండి

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,